# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 319 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 29-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-





అనతి కాలంలోనే ప్రజల మన్ననలు చూరగొన్న వన్ నేషన్ దినపత్రికను చదవండి... చదివించండి....

వన్ నేషన్ దినపత్రికను ఆదరిస్తున్న పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు మా హార్థిక శుభాకాంక్షలు


# కృష్ణా జలాల్లో 600 టీఎంసీలు మనవే..

**- 75 శాతం డిపెండబులిటీతో 555 టీఎంసీలు సాధించాలి - పోలవరం డైవర్షన్ ద్వారా వచ్చే జలాల్లో మరో 45 టీఎంసీలూ మనకే.. - నీటి వివాదాల కేసులపై సమీక్షలో సీఎం**



**హైదరాబాద్, ఆగస్టు 28 (వన్‌నేషన్):** కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కేలా కృషి చేయాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఉమ్మడి ఏపీకి బచావత్ ట్రైబ్యునల్ గంపగుత్తగా కేటాయించిన 811 టీఎంసీల్లో 555 టీఎంసీలు తెలంగాణకు దక్కేలా జస్టిస్ బ్రిజ్ష?షకుమార్ ట్రైబ్యునల్‌లో వాదనలు ఉండాలని తెలిపారు. జల వివాదాలపై సుప్రీంకోర్టులో ఉన్న వివిధ కేసులతో పాటు బ్రిజ్ష?షకుమార్ ట్రైబ్యునల్ (కృష్ణా-2)లో వాదనలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎస్ వైద్యనాథన్‌తో కలిసి సీఎం శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభు త్వం కృష్ణా డెల్టాకు తరలించే 80టీఎంసీల గోదావరి జలాలకు బదులుగా నాగార్జునసాగర్ ఎగువన ఉన్న రాష్ట్రాలు కృష్ణాలో అంతమొత్తం నీటిని వినియోగించుకోవచ్చనే వెసులుబాటు వల్ల ఉమ్మడి ఏపీకి దక్కి న 45 టీఎంసీలు కలిపి మొత్తం 600 టీఎంసీల కృష్ణాజలాలు తమకు రావాలని 2023లో స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ (ఎస్‌వోసీ) దాఖలు చేసినట్లు న్యాయవాదు లు సీఎంకు నివేదించారు. ఈ కేసులో ఏపీ కౌంటర్ వాదనలు వినిపించడం పూర్తయిందని, తెలంగాణ రీజాయిండర్ ప్రారంభమైందని తెలిపారు. దీంతో కృష్ణాలో మొత్తంగా ఉమ్మ డి ఏపీకి లభించే 856 టీఎంసీల్లో 600 టీఎంసీలు తెలంగాణకు దక్కేలా వాదనలు ఉండాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ఆ మేరకు నీటి వినియోగానికి ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నామని గుర్తుచేశారు. పోలవరం ద్వారా కృష్ణా డెల్టాకు 80 టీఎంసీలు తరలించడం వల్ల ఉమ్మడి ఏపీకి దక్కే 45 టీఎంసీలపై పూర్తి అధికారం తెలంగాణదేనని సీఎం స్పష్టం చేశారు. ఈ 80 టీఎంసీల్లో 35 టీఎంసీల వినియోగానికి మహారాష్ట్ర, కర్ణాటకలు

2లో




**అమరావతి, ఆగస్టు 28 (వన్‌నేషన్):** స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగడం గొడ్డలి పార్టీ అధినేతకు ఇష్టం లేదని, అందుకే వాటిని అడ్డుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలూ చేస్తున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగించాలని.. ప్రతి బూత్, యూనిట్, క్లస్టర్ పరిధిలో టీడీపీని బలోపేతం చేయాలని ఆదేశించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు.. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు ఐక్యంగా ఉండాలని పిలుపిచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ యూనిట్ ఇన్‌చార్జుల శిక్షణ తరగతులకు ఆయన హాజరయ్యారు. శుక్రవారం నిర్వహించిన తరగతి 50వది కావడంతో చంద్రబాబు చేతుల మీదుగా ట్రైనర్లకు ప్రశంసాపత్రాలు అందించారు. అనంతరం యూనిట్ ఇన్‌చార్జులతో ఆయన 'కాఫీ కబుర్లు' నిర్వహించారు. విలేకరులతో కూడా మాట్లాడారు. ఎన్నికలు జరగకుండా అడ్డుకోవడం లేదా వీలైనంత ఎక్కువ కాలం అవి వాయిదా పడేలా చూడడమే లక్ష్యంగా వైసీపీ వాళ్లు పనిచేస్తున్నారని.. ఎక్కువ కాలం వాయిదా వేయించగలిగితే అధికార పార్టీకి నష్టం జరిగి తమకు మేలు జరుగుతుందనే దింపుడు కళ్లెం ఆశతో జగన్ వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. 'సర్' ప్రక్రియపై గొడ్డలి పార్టీ కోర్టుకు వెళ్లిందని, ఎన్నికలను అడ్డుకోవడమే లక్ష్యంగా పనిచేస్తోందని విమర్శించారు. 'సర్'

3లో

# ఇందిరమ్మ టవర్స్‌తో పేదల సొంతింటి కల సాకారం

**- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**




**హైదరాబాద్, ఆగస్టు 28 (వన్‌నేషన్):**రాజేంద్రనగర్ నియోజకవర్గం లక్ష్మీగూడలోని లక్ష్మీ భవనం--పొదుపు సంఘం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ లక్కీ డ్రా కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పేద కుటుంబాలకు శాశ్వతమైన, నాణ్యమైన ఇళ్లను ఉచితంగా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్లు, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో పట్టణ పేదల కోసం ప్రత్యేకంగా లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని, తొలి దశ పైలట్ ప్రాజెక్టుగా




**- ప్రధాని రాఖీ వేడుకలు - మోదీకి రాఖీలు కట్టిన విద్యార్థినులు - రాఖీ కట్టిన వారిలో తెలుగు బాలిక మధుమిత**

**న్యూఢిల్లీ, ఆగస్టు 28 (వన్‌నేషన్):** మోదీ రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. దేశం నలుమూలల నుంచి న్యూఢిల్లీలోని ప్రధాని నివాసానికి వచ్చిన విద్యార్థినులతో మోదీ రక్షాబంధన్ వేడుకలు చేసుకున్నారు. చిన్నారులతో రాఖీలు కట్టించుకుంటూ, హైఫైవ్‌లు ఇస్తూ.. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తూ, ఆ పిల్లలు చెప్పిన కవితలు వింటూ కోలాహలంగా గడిపారు.

ఢిల్లీ ప్రసాద్ నగర్‌లోని 'ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ' డాక్టర్ బి.వి. నాథ్ అండ్ టి.ఆర్. రావు మెమోరియల్ సీనియర్ సెకండరీ స్కూల్ 12వ తరగతి విద్యార్థిని, తెలుగు అమ్మాయి సాయి మధుమిత కూడా ఈ వేడుకల్లో ప్రధాని మోదీకి రాఖీ కట్టారు. ఈ వేడుకలకు ఢిల్లీలోని వివిధ పాఠశాలల నుంచి దాదాపు 100 మంది విద్యార్థినులు ఎంపికవ్వగా.. వారిలో సాయి మధుమిత ఒక్కరే తెలుగు అమ్మాయి కావడం విశేషం. 2026-27 విద్యా సంవత్సరంలో సైన్స్ విభాగంలో ప్రతిభ కనబరిచిన మధుమిత ఈ వేడుకల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నారు. ప్రధాని మోదీకి రాఖీ కట్టే అవకాశం లభించడం తన జీవితంలో మర్చిపోలేనని మధుమిత ఆనందం వ్యక్తం చేశారు.


వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని




అనుకుంటున్నారా? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా? అయితే రండి...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# ఇందిరా పార్క్ వద్ద జరిగిన భారీ మహాధర్నా కార్యక్రమం విజయవంతం



హైదరాబాద్, ఆగస్టు 28 (వన్‌నేషన్): TEJAC రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఇందిరా పార్క్ వద్ద జరిగిన భారీ మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేసినందుకు ఈ మహా ధర్నాకు హైదరాబాద్ జిల్లా. రంగారెడ్డి జిల్లా. హైదరాబాద్ నగర శాఖ తరపున వేలాదిమంది ఉద్యోగులు అధికారులు పెన్షనర్స్ నలుమూలల నుండి దాదాపు 9వేల మంది ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్లకు. మహా ధర్నా కార్యక్రమానికి హాజరైన వారికి TGEJAC హైదరాబాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్, TGEJAC హైదరాబాద్ జిల్లా చైర్మన్ శ్రీ విక్రమ్, TGEJAC రంగారెడ్డి జిల్లా చైర్మన్ శ్రీ పూటు యశ్వంత్, హైదరాబాద్ సిటీ కన్వీనర్ Dr G.గండూరి వెంకటేష్, జిల్లా కన్వీనర్ MB.కృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ Dr K.రామారావు .అందరికీ ఉద్యమ అభినందనలు తెలియజేశారు.

# కులమతాలకు ప్రతీక రాఖీ పండగ : గుండా నిరంజన్

## - గుండా నిరంజన్ కు రాఖీ కట్టిన మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ అక్క చెల్లెళ్ళు

## - అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల ఆప్యాయతే రక్షాబంధన్



మల్కాజిగిరి, ఆగస్టు 28 (వన్‌నేషన్): కుల మతాలకు ప్రతీక రాఖీ పండగ అని మల్కాజ్గిరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ అన్నారు. శుక్రవారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మల్కాజిగిరి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆశ ఆధ్వర్యంలో గుండా నిరంజన్ కు రాఖీలు కట్టారు. మహిళా కాంగ్రెస్ లో ముస్లింలు కూడా రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొని రాఖీలు కట్టి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా గుండా నిరంజన్ మాట్లాడుతూ అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ ఎంతో పవిత్రంగా జరుపుకుంటామని అక్క తమ్ముళ్ళ, అన్నాచెల్లెళ్ల ఆప్యాయత, అనురాగానికి రక్షాబంధన్ ప్రతీక అని కొనియాడారు. రక్షాబంధన్ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు యూసుఫ్, మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ నాయకురాలు భాగ్యలక్ష్మి జన, చైతన్య, చిన్న రాణి, రోజా రమణి, జిన్ని, మహాలక్ష్మి అనిత తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో శ్రీ కె నాగబాబు గారు చైర్మన్ (క్యాబినెట్ ర్యాంక్) ప్రమాణ స్వీకారం చేయు సందర్భమున శుభాకాంక్షలు తెలిపిన మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న



మంగళగిరి, ఆగస్టు 28 (వన్‌నేషన్): ఈరోజు మంగళగిరిలోని అరణ్య భవన్ లో శ్రీ కొణిదల నాగబాబు గారు చైర్మన్ ( క్యాబినెట్ ర్యాంక్ )ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏపీ గ్రీన్ ఆనరబుల్ మెంబర్ లెజిస్లేటివ్ కాన్సిల్ ఆంధ్రప్రదేశ్ గా ప్రమాణ స్వీకారం చేయు సందర్భమున కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న, శ్రీ కొణిదల నాగబాబు గారిని కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ కొణిదల నాగబాబు గారితో మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో పాటు ఇంకా ఉన్నత స్థితిలోకి ఎదగాలని దేవుణ్ణి ప్రార్థించుచున్నానని వాల్మీకి బి లక్ష్మన్న తెలిపారు.

# కృష్ణా జలాల్లో 600 టీఎంసీలు మనవే..

(1వ పేజీ తరువాయి)

ప్రాజెక్టులు నిర్మిస్తున్నాయని, మిగతా 45 టీఎంసీలు తెలంగాణకు దక్కాల్సిందేనని తెలిపారు. జస్టిస్ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ 2011లో ఇచ్చిన అవార్డుపై సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసులో వచ్చేనెలలో వాదనలు వినిపించాల్సి ఉందని న్యాయవాదులు తెలిపారు. దీంతో కృష్ణా ట్రిబ్యునల్-2 తీర్పు అమల్లోకి వస్తే తెలంగాణకు అన్యాయం జరిగే ప్ర మాదం ఉందని, సరైన గ్యారంటీలు లభించకుండా ఈ తీర్పునకు అంగీకారం తెలపరాదని సీఎం అన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో జలవిద్యుత్ ఉత్పాదన కోసం జారీచేసిన జీవోపై సుప్రీంకోర్టులో కేసు ఉందని అధికారులు తెలిపారు. పోలవరం-బనకచర్ల అనుసంధానాన్ని సవాలుచేస్తూ దాఖలు చేసిన కేసులో సమ్మర్ జారీ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయమైన నీటి వాటాను సాధించేలా పోరాటం చేయాలని సీఎం కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ అడ్వొకేట్ జనరల్‌తో పాటు కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) మాజీ చైర్మన్ కుశ్విందర్ వోహ్రా తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో 'శ్రీస్ క్లౌడ్ కిచెన్' ప్రారంభం



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 28 (వన్ నేషన్): ఇంటివంటి రుచిని, పరిశుభ్రతను, నాణ్యతను కోరుకునే ఆహార ప్రియుల కోసం వనస్థలిపురం పరిసర ప్రాంతాల్లో 'శ్రీస్ క్లౌడ్ కిచెన్' అందుబాటులోకి వచ్చింది. వనస్థలిపురంలోని రెడ్ ట్యాంక్ నుండి ఎన్‌జీవో కాలనీ రోడ్ లో విజయ కార్ వాష్ సమీపంలో ఈ క్లౌడ్ కిచెన్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు రవితేజ, మేనేజర్ కృష్ణ తెలిపారు.కేవలం నెయ్యితోనే తయారీ.. తమ వద్ద తయారయ్యే వంటకాల్లో నాణ్యమైన పదార్థాలను వినియోగిస్తూ, అన్ని ఐటమ్స్‌ను కేవలం నెయ్యితోనే తయారు చేసి అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కస్టమర్ల ఆరోగ్యమే తమకు అత్యంత ముఖ్యమని, రుచితో పాటు పరిశుభ్రత, నాణ్యత విషయంలో రాజీపడబోమని పేర్కొన్నారు. కస్టమర్లు తమపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ కాపాడుకుంటామని చెప్పారు.

**వివిధ రకాల రుచికరమైన వంటకాలు..**

పనీర్ బిర్యానీ, కబాబ్స్, చికెన్ వింగ్స్, చికెన్ లాలీపాప్స్ తదితర రుచికరమైన వంటకాలు అందు బాటులో ఉంటాయి. ఇంటి వాతావరణంలో తయారుచేసే హోమ్‌మేడ్, హైజీనిక్, హార్ట్‌ఫెల్ట్ ఆహారమే తమ ప్రత్యేకత అని నిర్వాహకులు పేర్కొన్నారు.కస్టమర్ల సంతృప్తే లక్ష్యం.ఆహారం విషయంలో రుచి ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. అందుకే నాణ్యమైన పదార్థాలతో పరిశుభ్రమైన వాతావరణంలో వంటకాలను తయారు చేస్తున్నాం. కస్టమర్లకు మంచి ఆహారాన్ని అందించడంతో పాటు వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మా ప్రధాన లక్ష్యం. వనస్థలిపురం, ఎన్‌జీవో కాలనీ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని నిర్వాహకులు కోరారు.ప్రధాన ప్రత్యేకతలు:పనీర్ బిర్యానీ,కబాబ్స్,చికెన్ వింగ్స్,చికెన్ లాలీపాప్స్,నెయ్యితో తయారీ,హోమ్‌మేడ్ రుచి,హైజీనిక్ తయారీ,కస్టమర్ల ఆరోగ్యానికి ప్రాధాన్యం,ఫాస్ట్ డెలివరీ సదుపాయం కలదని నిర్వాహకులు తెలిపారు.

# ఇందిరమ్మ టవర్స్‌తో పేదల సొంతింటి కల సాకారం

(1వ పేజీ తరువాయి)

నాలుగు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 480 ఇళ్ల చొప్పున నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయని చెప్పారు. త్వరలో మరో నాలుగు నియోజకవర్గాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని వెల్లడించారు.

ఇందిరమ్మ టవర్స్‌లో ఒక్కో ఫ్లాట్ సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుందని మంత్రి తెలిపారు. భూమి విలువతో కలిపి ఒక్కో ఇంటి విలువ సుమారు రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఉంటుందని, ఇందులో భూమి విలువ సుమారు రూ.50--60 లక్షలు, నిర్మాణ వ్యయం సుమారు రూ.10--15 లక్షలు ఉంటుందని వివరించారు. ఇంత విలువైన ఇంటిని పేద కుటుంబాలకు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం అందిస్తోందన్నారు. లబ్ధిదారుల కుటుంబంలోని మహిళ పేరు మీద ఇంటిని రిజిస్ట్రేషన్ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇతర ఛార్జీలను కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.

గతంలో పేదలకు ఇళ్లు కేటాయించే సమయంలో వారి నివాస ప్రాంతాలకు 30--40 కిలో మీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల ఉపాధి, పిల్లల చదువులు, స్థానిక సామాజిక సంబంధాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గంలోనే లేదా సమీప ప్రాంతంలోనే ఇళ్లను నిర్మించి అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. రిజర్వేషన్ నిబంధనలను పాటిస్తూ బహిరంగ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపడుతున్నామని చెప్పారు. లక్కీ డ్రాలో పేరు వచ్చినంత మాత్రాన తుది కేటాయింపు జరిగినట్లు కాదని స్పష్టం చేశారు. అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి భౌతికంగా పరిశీలించి, పత్రాలు మరియు అర్హతలను ధ్రువీకరించిన అనంతరం తుది ఎంపిక, కేటాయింపు జరుగుతుందని తెలిపారు.

మొదటి విడత లక్కీ డ్రాలో ఇల్లు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. భవిష్యత్‌లో మరింత ప్రభుత్వ భూమిని సమీకరించి ఇళ్ల నిర్మాణాన్ని విస్తరించినప్పుడు మిగిలిన అర్హులైన దరఖాస్తుదారులను తదుపరి విడతల్లో పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఒకసారి లక్కీ డ్రాలో పేరు రాకపోయిందని దరఖాస్తు ముగిసిపోయినట్లు కాదని, అర్హులైన వారికి తదుపరి దశల్లో కూడా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు.

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ఒక సంవత్సరంలోపు ఇళ్లను సిద్ధం చేసి లబ్ధిదారులకు తాళాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇది కేవలం ఇల్లు ఇచ్చే కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు శాశ్వత చిరునామా, భద్రమైన భవిష్యత్తు, పిల్లలకు మెరుగైన జీవితం, మహిళలకు ఆస్తిపై హక్కును కల్పించే కార్యక్రమమని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో "పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అనే నిబద్ధతతో ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు.

స్థానిక శాసనసభ్యులు ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. ఇల్లు లేని పేద కుటుంబాల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

హౌసింగ్ బోర్డు ఎండీ పి.వి. గౌతమ్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి కేటాయించిన 480 ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. ఈ ఇళ్ల కోసం మొత్తం 1,881 మంది దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు రిజర్వేషన్ అమలు చేస్తూ లక్కీ డ్రా ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లక్కీ డ్రాలో పేరు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, వెయిటింగ్ లిస్ట్ నిర్వహించి, భవిష్యత్ దశల్లో మరిన్ని ఇళ్లు మంజూరైనప్పుడు వారికి కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు హౌసింగ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని ఎండీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి, రాజేందర్ నగర్ ఆర్డీఓ శ్రీధర్, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# జవాన్లకు 'మై గిఫ్ట్' ఆత్మీయ రక్షాబంధన్

హైదరాబాద్, ఆగస్టు 28 (వన్‌నేషన్): 'మై గిఫ్ట్' ఆధ్వర్యంలో ఆర్మీ క్యాంపస్‌లో రక్షాబంధన్ వేడుకలను ఆత్మీయంగా నిర్వహించారు. ప్రముఖ జాతీయ కవి, బహుభాషావేత్త, 'మై గిఫ్ట్' రూపశిల్పి డా. పెరుక రాజు దేశ రక్షణలో నిరంతరం సేవలందిస్తున్న భారతీయ సైనికులకు రాఖీలు కట్టి, మిఠాయిలు అందజేసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్, పరస్పర ప్రేమ, రక్షణ, బాధ్యతలకు ప్రతీకగా నిలిచే భారతీయ సంస్కృతిలోని విశిష్ట పండుగ. దేశ సరిహద్దులను కాపాడే జవాన్లకు రాఖీ కట్టడం ద్వారా "దేశాన్ని రక్షించే చేతికి దేశ ప్రజల ఆత్మీయతే రక్ష" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.



ఈ సందర్భంగా డా. పెరుక రాజు మాట్లాడుతూ, ఇలాంటి పండుగలు సైనికులు, ప్రజల మధ్య ఆత్మీయ బంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు జాతీయ భావాన్ని, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పండుగలు కేవలం సంప్రదాయాలకు పరిమితం కాకుండా ఐక్యత, ప్రేమ, దేశభక్తిని తరతరాలకు అందించే సాంస్కృతిక వారధులని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జగన్, పెరుమాళ్, హీరా, గణేష్, పాండి, అమన్ తదితరులు పాల్గొన్నారు. రాఖీలు కట్టి, మిఠాయిలు పంచుకోవడంతో ఆర్మీ క్యాంపస్‌లో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఆనందం వ్యక్తం చేశారు.

# అల్కాపురి కాలనీలో ఘనంగా స్వదేశీ జనరిక్ మెడికల్ అండ్ సర్జికల్ హోల్‌సేల్ అండ్ రిటైల్ స్టోర్ ప్రారంభోత్సవం



అల్కాపురి/వన్ నేషన్ : నాగోల్ అల్కాపురి కాలనీ లోని పార్క్ సమీపంలో మీసేవ ఎదురుగా ప్రొప్రైటర్ పల్లె శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వదేశీ జనరిక్ మెడికల్ అండ్ సర్జికల్ హోల్‌సేల్ అండ్ రిటైల్ స్టోర్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్, టిపిసిసి సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దేవ భాస్కర్ రెడ్డి పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజా మన్ననలను పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాలైన మెడిసిన్, సర్జికల్ ఐటమ్స్ ఎంతో మంచి రీజనబుల్ రేట్లలో లభిస్తాయని అన్నారు. ఇందులో జనరిక్ మెడిసిన్ లో 30 నుండి 80% డిస్కౌంట్ ఉంటుందని అన్నారు. సర్జికల్ ఐటమ్స్ పై కూడా మంచి డిస్కౌంట్ ఉంటుందని అన్నారు. బ్రాండెడ్ మెడిసిన్ మీద 20% డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. ఐదు కిలోమీటర్ల పరిధిలోపు ఉచిత హోమ్ డెలివరీ ఉంటుందని అన్నారు. మెడిసిన్స్, సర్జికల్ ఐటమ్స్ తో పాటు కాస్మోటిక్ ఐటమ్స్, అన్ని జనరల్ ఐటమ్స్ మంచి క్వాలిటీతో రీజనబుల్ రేట్లలో లభిస్తున్నాయని తెలిపారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9866699268 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.



హైదరాబాద్, ఆగస్టు 28 (వన్‌నేషన్): రాఖీ పౌర్ణమి హిందూ బంధువులకు రక్షబహన్ శుభాకాంక్షలు మన భారత దేశ మరి తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు, జలపాల మధు కుమార్ తెలంగాణ భారతీయ జనతా పార్టీ , తెలంగాణ రాష్ట్ర దళిత మోర్చా ప్రచార కన్వీనర్ జలపాల మధు

# స్థానికంలోనూ సత్తా

(1వ పేజీ తరువాయి)

ఓటర్ల తుది జాబితాను కేంద్ర ఎన్నికల కమిషన్ ఎప్పుడు ప్రకటించినా.. అది రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించే స్థానిక ఎన్నికలకు అడ్డుకాబోదని స్పష్టంచేశారు. చంద్రబాబు ఇంకా ఏం చెప్పారో ఆయన మాటల్లోనే..

## దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి..

సొంతంగా పేపర్, చానల్ పెట్టుకున్న పార్టీ మన రాష్ట్రంలో తప్ప దేశంలో ఎక్కడా లేదు. మీడియాను అడ్డం పెట్టుకుని గొడ్డలి పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని టీడీపీ కార్యకర్తలు తిప్పికొట్టాలి.



హైదరాబాద్, ఆగస్టు 28 (వన్‌నేషన్): ఝున్‌ఝును జిల్లా, పచేరి కలా నివాసి, గౌరవనీయ పాత్రికేయుడు అశోక్ సేన్, బీజేపీ కిసాన్ మోర్చా హైదరాబాద్ నగర కార్యదర్శిగా నియమితులయ్యారు. హైదరాబాద్ నగర కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాణిక్ ప్రభు రావల్ సోపి. గమనార్హం, అశోక్ సేన్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రీయ హిందూ వాహిని సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడిగా మరియు తెలంగాణ జన చేతన నూతన బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన మానవ హక్కుల సంస్థ అయిన యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేస్తున్నారు. ఆయన శ్రీ నారాయణ సేన రాష్ట్ర అధ్యక్ష పదవిని కూడా నిర్వహిస్తున్నారు.

ధన్యవాదాలు, భవదీయుడు, అశోక్ సేన్

# బీజేపీ కిసాన్ మోర్చా గోల్కొండ జిల్లా కమిటీ కార్యదర్శిగా అశోక్ కుమార్ సేన్

**- పార్టీ అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తా -- అశోక్ కుమార్ సేన్ -**

**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు**



హైదరాబాద్, ఆగస్టు 28 (వన్‌నేషన్): భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చాలో కీలక బాధ్యతను అశోక్ కుమార్ సేన్‌కు అప్పగించారు. బీజేపీ కిసాన్ మోర్చా గోల్కొండ జిల్లా కమిటీ కార్యదర్శిగా అశోక్ కుమార్ సేన్ ఎన్నికయ్యారు. కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాణిక్ ప్రభు రావల్ ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతను అప్పగించిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావుకు అశోక్ కుమార్ సేన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, రైతుల సమస్యల పరిష్కారం, రైతు సంక్షేమం, ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## రైతు సంక్షేమమే దేశ ప్రగతికి పునాది

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అందుబాటులో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించడం తన ప్రధాన ప్రాధాన్యతగా ఉంటుందని అశోక్ కుమార్ సేన్ తెలిపారు. కిసాన్ మోర్చా ద్వారా రైతుల గొంతుకను మరింత బలంగా వినిపించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

## సామాజిక సేవలోనూ ప్రత్యేక గుర్తింపు

అశోక్ కుమార్ సేన్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పలు సామాజిక, సేవా సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ హిందూ వాహిని సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా, జనచేతన న్యూ బ్రాహ్మణ సేవా సంగం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మానవ హక్కుల సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా, శ్రీ నారాయణ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. వివిధ సామాజిక వర్గాలు, ప్రజా సమస్యలు, సేవా కార్యక్రమాలపై పనిచేసిన అనుభవం తనకు ఉందని, అదే అనుభవాన్ని కిసాన్ మోర్చా బాధ్యతల్లోనూ సమర్థవంతంగా వినియోగిస్తానని అశోక్ కుమార్ సేన్ తెలిపారు. "పార్టీ నాకు అప్పగించిన ఈ బాధ్యతను ఒక పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. రైతుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తాను. బీజేపీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా పూర్తి అంకితభావంతో పనిచేస్తాను" అని అశోక్ కుమార్ సేన్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డికి రాఖీ కడుతున్న ఆదర్శ ఫౌండేషన్ బాలికలు



చైతన్యపురి; ఆగస్టు, 28 వన్ నేషన్: రాఖీపౌర్ణమి సందర్భంగా దిల్సుఖ్ నగర్ లోని ఆదర్శ ఫౌండేషన్ లోని అనాథ బాలికల మధ్య రాఖీ సెలెబ్రేషన్స్ చేసుకొన్న పిల్లల మధ్య భోజనం చేసిన చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి. మిత్రులు ప్రసాద్, ప్రశాంత్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జలంధర్, చింటు, నాగరాజు, శ్రవణ్, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాఖీ పండుగ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులకు రాఖీలు కట్టిన మేతరి రోజా రాణి



హైదరాబాద్ ఆగస్టు 28( వన్ నేషన్ ప్రతినిధి): సోదర--సోదరీమణుల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను పురస్కరించుకొని ఎంహెచ్‌డి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్--డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవాల కమిటీ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి మేతరి రోజా రాణి పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక ఉద్యమ నాయకులను కలిసి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్‌ను వారి నివాసంలో కలిసి రోజా రాణి రాఖీ కట్టారు. అనంతరం ఆయన సతీమణి శ్రీమతి ఈటల జమునమ్మతో పాటు కుటుంబ సభ్యులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగను రాష్ట్ర కార్యాలయంలో కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కూడలి ప్రవీణ్, కొమ్ము కృష్ణ, సుమన్ తదితర మాదిగ హక్కుల దండోరా నాయకులకు కూడా రోజా రాణి రాఖీలు కట్టిపండుగశుభాకాంక్షలుతెలిపారు.

అనంతరం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను వారి నివాసంలో కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సతీమణికి కూడా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రోజా రాణి మాట్లాడుతూ.. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు, సామాజిక ఉద్యమకారులతో సోదర భావంతో ఈ పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

# ఆంథే 2026ను ప్రారంభించిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్)

## విద్యార్థులు తమ సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడానికి మరియు పోటీ పరీక్షలలో విజయం కోసం సిద్ధం కావడానికి సహాయపడే అతిపెద్ద ప్రతిభాన్వేషణ పరీక్ష.







**హైదరాబాద్, ఆగస్టు 28 (వన్‌నేషన్):** భారతదేశంలోనే అత్యంత సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ ప్రతిభాన్వేషణ పరీక్ష, గత 16 సంవత్సరాలలో 1 కోటి మందికి పైగా విద్యార్థులను నమోదు చేసుకుంది. ఇది శాస్త్రీయ మూల్యాంకనం, జాతీయ బెంచ్‌మార్కింగ్ మరియు వ్యక్తిగత విద్యా పరిజ్ఞానంను మిళితం చేసి, విద్యార్థులు ఏ అంశాలలో తమను తాము మెరుగుపరచుకోవాలో మరియు తదుపరి ఏమి చేయాలో అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది.

### ఆంథే 2026 క్లుప్తంగా...

గత 16 సంవత్సరాలలో 1 కోటి మందికి పైగా విద్యార్థులు నమోదు చేసుకున్న ఆంథే , భారతదేశంలోనే అతిపెద్ద , అత్యంత సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రతిభాన్వేషణ పరీక్ష. పరీక్షలోని ప్రతి ప్రశ్న ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం రూపొందించబడింది. ఇది వివిధ సబ్జెక్టులలోని నిర్దిష్ట భావనలను, సామర్థ్యాలను అంచనా వేయడానికి ఉద్దేశించబడింది. విద్యార్థి యొక్క విద్యా ప్రతిభ, పోటీకి సంసిద్ధత, పరీక్షా ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి, కేవలం మార్కులకు అతీతంగా చూసే ఒక సమగ్రమైన, శాస్త్రీయంగా రూపొందించిన నిర్ధారణ మూల్యాంకనం. విద్యార్థుల ప్రతిభ, ప్రదర్శనలకు బహుమతులుగా 100% వరకు స్కాలర్‌షిప్‌లు మరియు రూ. 2.5 కోట్ల నగదు బహుమతులు అందించబడతాయి.

ఆగస్టు 26, 2026: పోటీతత్వంతో కూడిన విద్యా ప్రయాణానికి సిద్ధమవుతున్న విద్యార్థికి, ఏమి చదవాలో తెలుసుకోవడం అనేది ఆ ప్రక్రియలో ఒక భాగం మాత్రమే. తాము ఏ స్థాయిలో ఉన్నారో, ఏ విషయాలలో రాణిస్తున్నారో, ఎక్కడ మెరుగుపడాల్సిన అవసరం ఉందో అర్థం చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. సన్నద్ధతకు, స్వీయ అవగాహనకు మధ్య ఉన్న ఈ అంతరాన్ని పూరించడానికే గత 16 సంవత్సరాలుగా ఆకాశ్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ (ANTHE) ప్రయత్నిస్తోంది.

ఆంథే ప్రారంభమైనప్పటి నుండి ఒక కోటి మందికి పైగా విద్యార్థులు నమోదు చేసుకోవడంతో, ఈ పరీక్ష భారతదేశంలోని అతిపెద్ద, అత్యంత సుదీర్ఘకాలంగా నడుస్తున్న విద్యార్థి మూల్యాంకన వేదికలలో ఒకటిగా ఎదిగింది. ప్రతిభను గుర్తించే కార్యక్రమంగా ప్రారంభమైన ఆంథే, ఇప్పుడు ఒక క్రమబద్ధమైన విద్యా ప్రమాణంగా రూపాంతరం చెందింది. ఇది విద్యార్థులు తమ సన్నద్ధతను అంచనా వేసుకోవడానికి, వారి పోటీ సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడానికి, భవిష్యత్ ప్రయాణానికి బలమైన పునాది వేసుకోవడానికి సహాయపడుతుంది.

కేవలం తుది స్కోరు ద్వారా మాత్రమే విద్యార్థి ప్రతిభను కొలిచే మూల్యాంకనానికి భిన్నంగా, ఆంథే ఒక సమగ్రమైన, శాస్త్రీయంగా నిర్మాణాత్మకమైన నిర్ధారణాత్మక మూల్యాంకనంగా రూపొందించబడింది. ప్రతి ప్రశ్న ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం, నిర్దిష్ట భావనలు, సామర్థ్యాలకు గుర్తించేందుకు అనుగుణంగా రూపొందించబడింది. దీనివల్ల విద్యార్థులను విషయ పరిజ్ఞానం, అభిరుచి, విశ్లేషణాత్మక సామర్థ్యం, పరీక్షా ప్రవర్తన వంటి అంశాలలో మూల్యాంకనం చేయడానికి వీలవుతుంది. దీంతో విద్యార్థులు తమ ప్రతిభను ఒకే సంఖ్యకు పరిమితం చేయకుండా, తమ పనితీరు, బలాలు, మెరుగుపరుచుకోవాల్సిన అంశాలపై మరింత స్పష్టమైన అవగాహన పొందగలుగుతారు.

జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థుల ప్రయాణాలలో కూడా ఈ ముందస్తు అంచనా యొక్క ప్రాముఖ్యత స్పష్టంగా కనిపిస్తుంది. నీట్ యుజి 2026లో, మొదటి 100 ర్యాంకులు సాధించిన 41 మంది ఆకాష్ విద్యార్థులలో 31 మంది అంతకుముందు ఆంథే ద్వారా అర్హత సాధించినవారే. అలాగే, జేఈఈ అడ్వాన్స్ 2026లో మొదటి 100 లోపు ర్యాంక్ లను సాధించిన ఆకాష్ విద్యార్థులు 11 మందిలో 7 గురు ఆంథే విద్యార్థులే ఉన్నారు. ఈ ఫలితాలు విద్యార్థుల పోటీ పరీక్షల ప్రయాణంలో ప్రారంభ దశలోనే వారి సామర్థ్యాలను గుర్తించడం, క్రమబద్ధమైన విద్యా ప్రణాళికతో సిద్ధం చేయడం, నిరంతరం మార్గనిర్దేశం అందించడం ఎంత కీలక పాత్ర పోషిస్తాయో స్పష్టం చేస్తున్నాయి.

ఆంథే ప్రాముఖ్యత గురించి ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) ఎండి, సీఈఓ అయిన శ్రీ చంద్ర శేఖర్ గరిస రెడ్డి మాట్లాడుతూ "మా దృష్టిలో, ఆంథే అనేది కేవలం విద్యార్థికి లభించే స్కాలర్‌షిప్‌ను నిర్ణయించే పరీక్ష మాత్రమే కాదు. సరైన మార్గదర్శకత్వం, ఎంతో ప్రభావం చూపగల కీలక దశలో, విద్యార్థులు తమ విద్యాపరమైన సామర్థ్యాన్ని తామే స్వయంగా అర్థం చేసుకోవడంలో సహాయపడటమే దీని ప్రధాన ఉద్దేశ్యం. గత 16 ఏళ్లుగా, కోటి మందికి పైగా విద్యార్థులు తమ సామర్థ్యాన్ని అంచనా వేసుకోవడానికి, తమ ప్రస్తుత స్థాయిని తెలుసుకోవడానికి ఆంథే ని ఒక గొప్ప అవకాశంగా భావించి విశ్వసించారు. ఈ పరీక్ష యొక్క ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం విద్యార్థి సాధించిన మార్కులను మాత్రమే కాకుండా వారి బలాలు, సన్నద్ధత , మెరుగుపరచుకోవాల్సిన అంశాల గురించి లోతైన అవగాహనను కల్పిస్తుంది. ప్రతి విద్యార్థి ఆంథే ద్వారా తమ విద్యా ప్రయాణంపై మరింత స్పష్టతను, భవిష్యత్తు కోసం సరైన అవగాహనతో కూడిన మార్గాన్ని పొందాలని మేము కోరుకుంటున్నాము"అని అన్నారు.

ఈ పరీక్ష విలువ దాన్ని రాసి, పూర్తి చేయడంతో ముగిసిపోదు. పరీక్ష అనంతరం విద్యార్థులకు అందే ఫలితాలు, అవగాహన, మార్గనిర్దేశంలోనే దాని అసలు ప్రయోజనం కనిపిస్తుంది. ఆంథేలో పాల్గొనే ప్రతి విద్యార్థికి సమగ్రంగా రూపొందించిన 'ఆంథే ఇంటెలిజెన్స్ రిపోర్ట్' అందుతుంది. పరీక్షలో సాధించిన ఫలితాలను కేవలం స్కోర్‌గా చూపించకుండా, విద్యార్థి విద్యా సామర్థ్యంపై ఉపయోగకరమైన, ఆచరణాత్మకమైన అవగాహన కల్పించేలా ఈ నివేదికను రూపొందించారు. ఈ రిపోర్ట్, విద్యార్థులు తమ సబ్జెక్టుల వారీగా ఉన్న బలాబలాలను, ఇంకా ఎక్కువ శ్రద్ధ పెట్టాల్సిన అంశాలను గుర్తించడంలో సహాయపడుతుంది. అదే సమయంలో, పోటీ పరీక్షల డిమాండ్లను ఎదుర్కోవడానికి తాము ఎంతవరకు సిద్ధంగా ఉన్నామనే దానిపై వారికి ఒక అవగాహనను కూడా అందిస్తుంది. ఈ రిపోర్ట్ ఒక విద్యార్థి ప్రతిభకు సంబంధించిన మూడు విభిన్న అంశాలను మరింతగా పరిశీలిస్తుంది-కాంపిటీటివ్ ఎగ్జామ్ సక్సెస్ పొటెన్షియల్ (జజుఊా), టెస్ట్-టేకింగ్ పర్సనాలిటీ (ఊా) మరియు అటెంప్ట్ ఇంటెలిజెన్స్ కోషెంట్ (ఊాఞు). వీటి ద్వారా విద్యార్థి పరీక్షను ఎలా ఎదుర్కొంటున్నాడనే దానిపై మరింత సమగ్ర అవగాహన లభిస్తుంది. ఉన్నత స్థాయి ఆలోచనా సామర్థ్యం, పోటీ పరీక్షల్లో సవాళ్లను ఎదుర్కొనే తీరు నుంచి... పరీక్ష సమయంలో అనుసరించే విధానం, ప్రశ్నలను ఎంచుకోవడంలో తీసుకునే నిర్ణయాలు, ఖచ్చితత్వం, రిస్క్ మధ్య పాటించే సమతుల్యత వరకు విద్యార్థి పరీక్షను ఎలా రాస్తున్నాడో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.

దీనివల్ల, ఇప్పటికే జెఈఈ లేదా నీట్ కోసం సన్నద్ధమవుతున్న విద్యార్థులకే కాకుండా, తమ విద్యా ప్రయాణంలో ఇంకా ప్రారంభ దశలో ఉన్నవారికి కూడా ఆంథే ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. జాతీయ బెంచ్‌మార్కింగ్‌ను అందించడం ద్వారా విద్యార్థులు తమ రాష్ట్రం, దేశవ్యాప్తంగా ఉన్న తోటివారితో పోలిస్తే తాము ఏ స్థాయిలో ఉన్నారో అర్థం చేసుకోగలరు. ఈ మూల్యాంకనం, పోటీ పరీక్షల దృక్కోణం నుండి తమ పనితీరును పరిశీలించుకోవడానికి , ముందుకు సాగుతున్న కొద్దీ తాము ఏ అంశాలలో బలోపేతం కావాలో గుర్తించడానికి వారికి వీలు కల్పిస్తుంది.

ఆంథే ప్రధానంగా ఒక విషయాన్ని విశ్వసిస్తుంది, మూల్యాంకనం అనేది ఫలితాన్ని చెప్పడంతో ముగియకూడదు.. ఆ ఫలితాన్ని ఆధారంగా చేసుకుని తదుపరి అడుగు వేయించేలా ఉండాలి. ఒక విద్యార్థి ఫలితం కేవలం వారు బాగా రాణించారా లేదా అని మాత్రమే చెప్పకూడదు; వారు దేనిలో రాణిస్తున్నారో, ఎక్కడ మెరుగుపడాల్సిన అవసరం ఉందో , తదుపరి దేనిపై దృష్టి పెట్టాలో అనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలో కూడా అది సహాయపడాలి. విద్యా సామర్థ్యాన్ని అంచనా వేయడంతో పాటు, పోటీ పరీక్షలకు విద్యార్థి సన్నద్ధత, పరీక్షను ఎదుర్కొనే తీరును కూడా పరిగణనలోకి తీసుకుంటూ ఆంథే రూపొందించబడింది. విద్యార్థి తన విద్యా ప్రయాణంలో అత్యంత కీలకమైన, సవాళ్లతో కూడిన దశకు చేరుకునేలోపే.. తన సామర్థ్యం, సన్నద్ధత, మెరుగుపరుచుకోవాల్సిన అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించడమే ఆంథే లక్ష్యం.

అర్హులైన విద్యార్థులు ఆకాష్ యొక్క క్లాస్‌రూమ్, హైబ్రిడ్ , డిజిటల్ ప్రోగ్రామ్‌లను పొందేందుకు వీలు కల్పిస్తూ, స్కాలర్‌షిప్‌లు ఆంథే యొక్క ఒక ముఖ్యమైన ఫలితంగా నిలుస్తాయి. ఆంథే 2026 కోసం, విద్యార్థులు వర్తించే ప్రమాణాలకు లోబడి 100% వరకు స్కాలర్‌షిప్‌లను పొందవచ్చు, దీనితో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ. 2.5 కోట్ల నగదు బహుమతులు కూడా లభిస్తాయి. ఈ పరీక్ష 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ఉద్దేశించబడింది. ఇది ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ పద్ధతులలో నిర్వహించబడుతుంది.

ఆంథే 2026 కొరకు రిజిస్ట్రేషన్లు ఇప్పుడు అధికారిక ఆంథే పోర్టల్ మరియు దేశవ్యాప్తంగా ఉన్న ఆకాష్ కేంద్రాల ద్వారా ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్ పరీక్ష 2026 అక్టోబర్ 27 నుండి నవంబర్ 1 వరకు నిర్వహించబడుతుంది, కాగా ఆఫ్‌లైన్ పరీక్ష 2026 అక్టోబర్ 11, 25 మరియు నవంబర్ 1 తేదీలలో జరుగుతుంది.

### ఆంథే గురించి...

ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ (ఆంథే ) భారతదేశంలోని అతిపెద్ద స్కాలర్‌షిప్ పరీక్షలలో ఒకటి. ఇది 7వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు క్లాస్‌రూమ్, హైబ్రిడ్ మరియు డిజిటల్ ప్రోగ్రామ్‌ల కోసం 100% వరకు స్కాలర్‌షిప్‌లను సంపాదించే అవకాశాన్ని అందిస్తుంది. ఈ పరీక్ష కీలకమైన సబ్జెక్టులలో విద్యార్థుల ప్రాథమిక నైపుణ్యాలను అంచనా వేస్తుంది. వారిని పోటీ పరీక్షలలో విజయం కోసం సిద్ధం చేస్తుంది.

### ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (AESL) గురించి

ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ూజుూా) భారతదేశంలోని ప్రముఖ టెస్ట్ ప్రిపరేటరీ కంపెనీ. ఇది ఒలింపియాడ్స్ వంటి పోటీ పరీక్షలతో పాటు, అత్యంత ప్రాముఖ్యత కలిగిన మెడికల్ (నీట్ ) మరియు ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలకు (జెఈఈ ) సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం సమగ్ర ప్రిపరేషన్ సేవలను అందించడంలో ప్రత్యేకత కలిగి ఉంది. ూజుూా భారతదేశ వ్యాప్తంగా 415కు పైగా కేంద్రాల నెట్‌వర్క్‌ను కలిగి ఉంది, ఇందులో ప్రస్తుతం 4 లక్షలకు పైగా విద్యార్థులు నమోదు చేసుకున్నారు. గత 37 సంవత్సరాలుగా ఇది బలమైన మార్కెట్ స్థానాన్ని మరియు బ్రాండ్ విలువను నిర్మించుకుంది. ూజుూా అనేది మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్ (MEMG)లో ఒక భాగం. MEMG అనేది విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు ఆరోగ్య బీమా రంగాలలో విస్తరించిన ఒక ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**